# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

03 శుక్రవారం, మే 2024 పేజీలు: 08


## అధికారం కోసమే చంద్రబాబు అపద్దాలు

**కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి అంజాద్ భాషా,**



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు కేవలం అధికారం కోసమే ప్రజలకు అపద్దాలు చెబుతున్నారని డిప్యూటీ సీఎం, కడప అసెంబ్లీ అభ్యర్థి ఎస్.బి. అంజాద్ భాషా అన్నారు గురువారం నియోజకవర్గంలో కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డిల తో కలిసి అంజాద్ భాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇందులో బాగంగా 13వ డివిజన్ కార్పొరేటర్ రామలక్ష్మణ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కడప నియోజకవర్గం లోని 13వ డివిజన్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా పటేల్ రోడ్డు వద్ద నుండి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు, కడప మేయర్ కే సురేష్ బాబు ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప రమేష్ రెడ్డి లు పటేల్ రోడ్డు వద్ద నుండి గడప గడపకు వెళ్లి వైస్సార్సీపీ పార్టీ జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వన్ని ఆఖండ మెజారిటీతో 4లో

# రాయచోటే జిల్లా కేంద్రం



- భూ హక్కుల రక్షణ చట్టం రద్దు చేస్తాం
- కడప స్టీల్ ఫ్యాక్టరీ ఏమైంది జగన్
- మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్
- రాయచోటిలో మైనార్టీల కోసం ప్రసూతి కేంద్రం ఏర్పాటు
- హజ్ కు వెళ్లే వారికి లక్ష ఆర్థిక సహాయం
- నూరు భాష కార్పోరేషన్ కు 100 కోట్లు
- కాపు కార్పొరేషన్ కు 15 వేల కోట్లు
- రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి 200 కోట్లు స్వాహా
- వైసిపి నాయకులపై నిప్పులు చెరిగిన బాబు
- ఉమ్మడి జిల్లాల్లో ప్రజాగళం సభలో మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు

రాయచోటి/కడప, మేజర్‌న్యూస్: రాయచోటే అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం నాడు రాయచోటిలో ప్రజాగళం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాయచోటి టిడిపి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డిని, పార్లమెంటు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డికి సరైన మొగుడు రాముడిని రంగంలోకి దించామని, ఈ సారి రాముడిని గెలిపించాలని ఆయన కోరారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన జగన్ చేశాడా అని ప్రశ్నించారు. ఒక్క వారంలో సిపిఎస్, పిఆర్‌సి రద్దు చేస్తామని చెప్పిన జగన్ రద్దు చేశాడా అని ప్రశ్నించారు. అంతే కాకుండా జాబ్ క్యాలెండర్, డిఎస్సీ ఇస్తానని చెప్పాడు అది కూడా ఇవ్వలేదన్నారు. అంతే కాకుండా రాష్ట్రాన్ని గంజాయి మయంగా చేసిన వ్యక్తి జగన్ అన్నారు. భూ హక్కుల రక్షణ చట్టాన్ని రద్దు చేసి మీ భూములను రక్షించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటో ఏమిటని ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో నిందితుడు అవినాష్ రెడ్డిని పక్కన పెట్టుకుని పాపం పిల్లవాడు అంటాడు జగన్. పిల్లవాడు అయితే బడికి పంపాలి కానీ పార్లమెంటుకు ఎందుకు జగన్ అని ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీలకు 50 సంవత్సరాలకే ఫించన్ ఇస్తాని హామీ ఇచ్చారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఎప్పుడైనా ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరిగిందా తమ్ముడు అని ప్రశ్నించారు. కడపలో స్టీల్ ప్లాంటు ఏమైందీ జగన్, హజ్ హౌస్ పూర్తి చేశావా జగన్ అని ప్రశ్నించారు. కడపలో, విజయవాడలో హజ్ హౌజ్ కడుతామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా రాయచోటిలో ముస్లీం మైనార్టీలు అధికంగా ఉన్న కారణంగా మైనార్టీ మహిళల కోసం ప్రసూతి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. హజ్ యాత్రకు వెళ్లే మైనార్టీ సోదరులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని చెప్పారు. దుల్హాన్, రంజాన్ తోఫా, విదేశీ విద్యను అందిస్తానని తెలిపారు. నూరు బాష కార్పోరేషన్ కింద 100 కోట్లు కేటాయిస్తానని, అదే విధంగా కాపు కార్పొరేషన్ కు 15వేల కోట్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఇమామ్ లకు 10వేలు, మౌజన్‌లకు 5 వేల జీతం ఇస్తానని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ముస్లీంలకు రక్షణ లేకుండాపోయిందని తెలిపారు. ఇకపోతే రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి భూగర్భ డ్రైనేజిలో కోట్లు కుంభకోణం 4లో

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి**




జమ్మలమడుగు మేజర్‌న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీలో మండల పరిధిలో అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నేను చేసిన అభివృద్ధిని చూసి ఈ సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎన్డీఏ కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం పంచాయతీగా ఉన్నప్పుడు పట్టుబట్టి మరి జమ్మలమడుగున మున్సిపాలిటీగా చేయించా నని మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి జమ్మలమడుగు పట్టణం,మండల పరిధిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి నూతన రహదారులు, పేదలకు ఇల్లు, త్రాగునీటి ప్లాంట్లు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, మెడికల్ క్యాంపు లు, నిరుద్యోగులకు జాబ్ మేళాలు నిర్వహించి ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. అంతేకాకుండా 4లో

## వైసిపి కంచుకోటను బద్దలు కొడదాం

**జీవితాన్ని పణంగా పెట్టి కార్యకర్తలను కాపాడుకుంటా**

**టిడిపి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి**



రాయచోటి, మేజర్‌న్యూస్: రాయచోటి వైసిపి కంచుకోట అనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదేపదే అంటున్నాడని వచ్చే ఎన్నికల్లో ఈ కంచుకోటను బద్దలు కొడదామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాడు రాయచోటిలో ప్రజాగలం బహిరంగ సభ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో టిడిపి కార్యకర్తలపై దాడులు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే వడ్డీకి వడ్డీ చెల్లించు కుంటామని ఆయన సూచించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే వారు వన్ సైడ్ అయితుందని ఆయన తెలిపారు. జీవితాన్ని పణంగా పెట్టి టీడీపీ నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. నాకు జన్మనిచ్చింది 8లో

## ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో వైసీపీలో 100 కుటుంబాలు చేరికలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు సంజీవ నగర్‌లో గురు వారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాతగుంట్ల మధు, వారి కుటుంబ సభ్యులు అనుచర వర్గం దాదాపు 100 కుటుంబాలు నేడు వైఎస్ఆర్సీపీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు, కౌన్సిలర్ పాతకోట మురళి వంశీధర్ రెడ్డితో కలిసి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాచమల్లు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా వుండి ప్రజా ప్రయోజనకరమైన పాలన అందించే పార్టీకి ఓటేయా లని కోరారు. అనంతరం పార్టీలో చేరిన పాతగుంట్ల మధు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పేద ప్రజలకు అందించిన సంక్షేమం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రాచమల్లు చేసిన అభివృద్ధికి, రాచమల్లు వ్యక్తిత్వానికి ఆకర్షితులై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి



సిద్ధవటం, మేజర్ న్యూస్ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు సుగవాసి జానకి రామ్ అన్నారు. ఉప్పరపల్లిలో తెలుగుదేశం పార్టీ, జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు జన జాతరగా కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు పుత్తా బాబు పూలమాల వేసి శాలువతో ఘనం గా సత్కరించారు అనంతరం ఇంటింటికీ తిరిగి కూటమి మేనిఫెస్టోను ప్రజల కు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని సంక్షే మం అభివృద్ధి ఒక చంద్ర బాబు నాయుడుకి సాధ్యమని అన్నారు.ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జనసేన నాయకులు అతిగారి దినేష్ మాట్లా డుతూ రాబోయే రోజుల్లో ఎన్డీఏ కూటమి గెలవడం తథ్యమని వారన్నారు కార్య క్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల, పేదల ఆశా జ్యోతి జగన్



రాజంపేట నియోజకవర్గ నాయకులు యరపురెడ్డి అజయ్ రెడ్డి, యరపు రెడ్డి ఆజం తమ్మ, సుండుపల్లి మండలంలోని ఆనంద్ నగర్ సిద్ధారెడ్డి గారిపల్లి రెడ్డన్న వారి పల్లి పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మీ ఇంట్లో అభివృద్ధి జరిగి ఉంటేనే చెబుతూ ఎందుకు సాగారు. అమ్మఒడి అయితే నేమి, చేయూత అయితనేమి, ఆసరా అయితేనేమి, విద్యా, వసతి దీవెనయితేనేమి, ఫీజు రీయిమెంట్ అయితేనేమి, కాపు నేస్తమైతేనేమి టైలర్లకు, రజకులకు,నాయి బ్రాహ్మణులకు అయితే నేమి, మత్స్యకారులకు, నేతన్నలకు,రైతు మిత్ర ఇలా ఎన్నో సంక్షేమ ఫలాలు పెట్టి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడు భారతదేశంలో ఎవరన్నా ఉన్నారంటే కేవలం ఒక్క జగన్మోహన్ రెడ్డి, మాత్రమే ఇవన్నీ కూడా మహిళలు ఎవరిపైన ఆధారపడకుండా ఒక ఆవు మేకో గొర్రె ఇవే కాకుండా చిన్నచిన్న వ్యాపారాలు చిల్లర అంగళ్ళు అయితేనేమి, చీరల వ్యాపారం అయితే నేమి, గాజుల వ్యాపారం అయితే నేమి, ఇలా ఎన్నో రకాలుగా వ్యాపా రం చేసి మహిళలు తన కాళ్లపై తన నిలబడి తన కుటుం బాన్ని గౌరవంగా సొసైటీలో జీవించాలన్నదే జగనన్న ధ్యేయం. అందుకనే ఇది జగనన్న ప్రభు త్వం మహిళల ప్రభుత్వం కాబట్టి మహిళలందరూ కూడా మరొక్కసారి జగ నన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మహిళలందరి పైన ఉందని యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి అన్నారు ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఒక ఓటు, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డికి మరో ఓటు..రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర అభివృద్ధికి మహిళల అభ్యున్నతకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కొండాపురం మండలంలో జోరుగా వైస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం



కొండాపురం మేజర్ న్యూస్ ప్రచారంలో పాల్గొన్న కడప ఎంపీ అవినాష్ రెడ్డి , జమ్మలమడుగు నియోజక వర్గం శాసనసభ సభ్యులు మూలే సుధీర్ రెడ్డి అనంతరం కార్యక్రమంలో భాగంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కోవిడ్ వ్యాధి దాటి అన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ ఆంధ్రప్ర దేశ్ లో నెంబర్ వన్ ముఖ్యమంత్రి గా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. గండికోట ప్రాజెక్ట్ ఫేస్ 2 గ్రామాలకు 10 లక్షల పరిహా రాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు, ఫేస్1 గ్రామాలకు రావాల్సిన పరివారానికి ప్రభుత్వం రాగానే ఆరు నెలల్లో 3.25 లక్షల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుంద న్నారు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు గడపగడపకు గ్రామ వాలంటరీల ద్వారా ప్రభుత్వం అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మంచి చేసి ఉంటేనే ఓటు వేయమని అడిగిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అని అంటే అది మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఓడిపోతామని భయంతో వైఎస్ఆర్సిపి పై తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు మండి పడ్డారు, ఈ సందర్భం గా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి జగనన్న అవకాశం కల్పించారని మీకు మరింత సేవ చేయడా నికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు నాకు ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డికు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరొకసారి జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన భాధ్యత మన అందరిదీ అని అన్నారు. కార్యక్రమంలో కొండాపురం మండల వైఎస్సార్ సీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీలకు టిడిపి అండ



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవుతానే రైల్వేకోడూరులో షాదీ ఖానా ఏర్పాటు జరుగుతుందని రూపానంద రెడ్డి తెలిపారు. టిడిపి హయాంలోని మైనార్టీలకు మేలు జరిగిందన్నారు. మైనార్టీ లో ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు కూటమి ప్రభుత్వం పరిష్కారం చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్, సయ్యద్ అబ్దుల్ రహీం, సయ్యద్ హబీబ్, హబీబుల్లా ముబారక్, టిడిపి ఖాదర్బాషా, మదర్ భాష, జమీర్ అక్బర్ బాషా, మస్తాన్, రెహమాన్, అస్మత్ భాష, మైనార్టీ ముస్లిం మహిళా నాయకు రాలు సయ్యద్ మెహతాజీ బేగం తదితరులు పాల్గొన్నారు. కొత్తకోడూరు, రాఘవరాజుపురం గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు చేరిక. కాపు సేన నియోజకవర్గ ఇన్చార్జ్ సుంకర రవి టిడిపిలో చేరిక. దివంగత మాజీ ఎంపీ గుణిపాటి రామయ్య కుమారుడు గునుపాటి కిరణ్, టిడిపి సీనియర్ కల్లా చలపతి, అనుములగుండం చంద్ర మోహన్, గునిపాటి రాయుడు ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## జై భారత్ పార్టీని గెలిపించండి

### ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ రఫి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటేసి జై భారత్ పార్టీని గెలిపించాలని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ రఫీ తెలి పారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా గెలిస్తే ప్రభుత్వ ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లా తీర్చిదిద్ది అత్యాధునికమైన వైద్య సదుపాయాల్ని ప్రజలకు అందిస్తానని, ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రొద్దుటూరు చరిత్రలోనే నిలిచి పోయేలా వైద్య సేవల్ని ప్రజలకు అందేలా చేస్తానని తెలిపారు. మంచి నీరు, రోడ్లు, మురుగునీటి కాలువలు వంటి కనీస అవసరాలను ఎక్కడా రాజీపడకుండా తీరుస్తాను. ప్రొద్దుటూరుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెస్తానని, ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తానని, గ్రామానికి సంభందించి మీకు అవసరమైన వసతులకోసం ఒక్క అర్జీ ఇచ్చినచో ప్రత్యేక దృష్టిపెట్టి నెరవేరుస్తానని వివరించారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి తక్షణం అదే రోజు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తాను. కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతుర్ని ఆశీర్వదించండి

### వైయస్ షర్మిల రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురుగా ప్రజల్లోకి వచ్చానని ప్రజలందరూ దీవించి ఆశీర్వదించాలని వైయస్ షర్మిల రెడ్డి అన్నారు గురువారం నియోజకవర్గంలోని పెద్దమోడియం, జమ్మలమడుగు, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాలలో కడప కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డి పర్యటించనున్నారని జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామం నుంచి షర్మిల రోడ్ షో ప్రారంభమవు తుంద న్నారు. మధ్యాహ్నం జమ్మలమడుగులో విరామ సమయంతో పాటు సిపిఐ సిపిఎం ఇతర మైనార్టీ వర్గాలతో సమావేశం ఉంటుందన్నారు. అనంతరం గూడెం చెరువు, కొత్త రోడ్డు, సున్నపురాళ్లపల్లె, ధర్మల్ మీదుగా చిలంకూరు వరకు పర్యటన ఉంటుందన్నారు. కావున కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అబ్జర్వర్ పాల్గొన్నారు. మాట్లాడుతున్న పాముల బ్రహ్మానంద రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన వైయస్సార్ అందరికి తెలిసిందే వైయస్సార్ వల్ల ప్రతి కుటుంబం బాగుపడిందని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ వల్ల అన్ని ప్రాజెక్టులు అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు కాబట్టి ఇప్పుడు ఎంపీగా వయసు షర్మిల రెడ్డి పోటీ చేస్తున్నారు ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నాను మమ్మల్ని ప్రజలు గెలిపించాలని కోరుకుంటున్నాము

## పులికల్లులో ఎన్నికల ప్రచారం



పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలం పులికల్లు పంచాయతీలో వైసీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టా రు. గురువారం పెద్దతిప్ప సముద్రం మండలం పులికల్లు పంచాయతీ బొంత వారిపల్లి, చలి మామిడివారిపల్లి, పులికల్లు, గుడ్డంపల్లి, సి.వి.పల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. రాజం పేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ శివన్న, వైసీపీ మండల కన్వీనర్ గణపతి రెడ్డి, వైఎస్ ఎంపిపిలు కృష్ణవేణి పప్పు రాజారెడ్డి, శోభా శంకర్, మండల సచివా లయ కన్వీనర్ డ్రిప్పు రమణ, వైసీపీ నాయకులు కొండా సిద్దార్థ, వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత చక్రవర్తి, మండల కార్యదర్శి కుంచె శ్రీనివాసులు, సర్పంచులు పూల గిరీష్, సుబ్బిరెడ్డి, శ్రీదేవి రామకృష్ణ, నాగ రత్నమ్మ భాస్కర్ నాయుడు, ఎంపీటీసీలు కార్యం చంద్రశేఖర్, ఉత్తన్న, వైసీపీ నాయకులు సందీప్ రెడ్డి, రాజశేఖర్, మధుకర్ రెడ్డి, మెకానిక్ చంద్రశేఖర్, కే ఎన్ శ్రీనివాస, వెంకట్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

### రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని యువనేత రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి కోరారు. గురువారం ఆయన ఈనెల 13వ తారీఖున జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక రామేశ్వరంలోని 29వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి అయిన వైఎస్ అవినాష్ రెడ్డికి మద్దతుగా వార్డులోని ప్రతి ఓటరును కలిసి ఓట్ల అభ్యర్థించారు. వార్డులోని ప్రతి కుటుంబ సభ్యులను పలకరిస్తూ మంచి చేసిన జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలని, అభివృద్ధి చేసిన రాచమల్లును మరొకసారి ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా గెలిపించేందుకు మీ అమూల్యమైన రెండు కోట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్ బాలా, నాటక అకాడమీ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, నాయకులు రాగా నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని మరోసారి గెలిపించండి



చెన్నూరు మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగితే వైసీపీని మళ్లీ గెలిపించాలని కమలాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి అరుణమ్మ,కోడలు నవ్య తేజ చెన్నూరు ప్రజలను కోరారు.ఎన్నికలు సమీపిస్తుండడంతో వైసీపీ శ్రేణులతో కలిసి గురువారం వైసీపీ అభ్యర్థులు ఎంపీ అవినాష్ రెడ్డి,ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి మద్దతుగా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను పంపిణి చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ వైసీపీ అధికారంలోకి రావాలన్నారు.వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి కమలాపురం అసెంబ్లీ అభ్యర్థిగా రవీంద్రనాథ్ రెడ్డి,పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డికు మద్దతుగా సోముల వారిపల్లె పంచాయతీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లోని 2.3.4.5, 6,7, 8,9,10,11,12 వార్డులలో వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు మెట్టుపల్లె అనురాధ, అరుణ, నంద్యాల మీనా, కోమల్, శిల్ప, రమణి, చమేలి, వసంత, గురులక్ష్మి, చీమలజ్యోతిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. మహిళల కోసం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథఖాలు ప్రకటించారని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బాలయ్య, నాగేశ్వరరావు, రాముడు, కుమార్, ప్రసాద్, బాలు మనోహర్, గంగాధర్, భాస్కర్, చలమయ్య, చక్రీ, నాగేంద్ర, హనుమంత రెడ్డి. మోహన్రెడ్డి, అమీర్ బ్రదర్స్, శ్రీను, వెంకటేష్, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

## షాజహాన్ బాషాను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

### రామిశెట్టి ఆంజనేయులు, బొమ్మి శెట్టి పురుషోత్తం పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా,రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని టీడీపీ సీనియర్ నేత 35వ వార్డు మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం పిలుపునిచ్చారు. పట్టణంలోని నీరుగట్టు వారిపల్లె 35వ వార్డు పరిధిలో గురువారం రామిశెట్టి ఆంజనేయులు, బొమ్మిశెట్టి పురుషోత్తంల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామిశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి షాజహాన్ బాషాతోనే సాధ్యమన్నారు.

## FormatC-1

(for candidate to publish in Newspapers ,TV) Declaration about criminal cases
(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in WP(Civil)No.536 of 2011(Public Interest Foundation &Or's. Vs. Union of India &Anr.)
Name and address of candidate:**VENKATA SUDHAKAR REDDY PALLAVOLUS/O VEERA REDDY, 107/A, ANNAVARAM VILLAGE, CHAPADU MANDAL,YSR KADAPA DISTRICT, ANDHRA PRADESH.**
Name of political party: **RASHTRIYA SAMAJ DAL (R) PARTY**
{Independent candidates should write "Independent" here)
Name of Election : **Assembly Elections 2024**
*Name of Constituency: **133- MYDUKUR, ASSEMBLY CONSTITUENCY**
I,VENKATA SUDHAKAR REDDY PALLAVOLU(name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| SI. No. | Name of Court | Case No. and dated | Status | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | J.F.C.M, Mydukur | Cr. No. 370/2021. Dated 20-10-2021 | For Appearance | he and others organized state bund in view ofdamaging of state TDP Party Office at Mangalgiri on 20-10-2021. Hence at 7.00 A.M at four road junction Mydukur town by giving slogans against AP Govt. |

B)Details about cases of conviction for criminal offences

| SI. no. | Name of Court& date(s) of order(s) | Description of offence (s)& punishment imposed | MaximumPunishment Imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency
Note:-
1.The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2.The matter in newspapersshall be published infont size of atleast12.
3.Details should be given separately for each case in separate rows.
4.If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5.The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases inFormatC-4 along with the account of electionexpenseswithing30daysofdeclarationofresultofelection. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned

## తప్పెట శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలో వైకాపాకు చెందిన తప్పెట శశిధర్ రెడ్డి పార్టీని వీడి మైదుకూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి పుట్టాసుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి అభ్యర్థి పుట్టాసుధాకర్ యాదవ్ గజమాలతో సత్కరించి టిడిపి గెలిపంచాలని కులాలు ముఖ్యంకాదని కుల, మతాలకు అతీతంగా ప్రజాసేవ చేసే పుట్టాను గెలిపించేందుకు సిద్దం కావాలని కార్యకర్తలను, నాయకులను కోరారు. ముఖ్యమంత్రి జగన్ కోసం సొంత డబ్బులు ఖర్చుచేసి ఏడు సంవత్సరాలుగా కష్టపడితే చివరకు తమ ఇంటిని లాక్కున్నారని ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిస్వార్ధపరుడైన పుట్టాసుధాకర్ యాదవ్‌ను గెలుపించుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీని గెలిపించి పుట్టాసుధాకర్ యాదవ్ ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, ధనపాల జగన్ తదితర నాయకులు పాల్గోన్నారు.



# వైసిపి గాలానికి టిడిపి చేపలు..



**రాత్రుల్లో జోరుగా మంతనాలు - టిడిపి నాయకులను వైసీపీలోకి లాగేందుకు ప్రయత్నాలు - కొందరు అనుకూలం మరి కొందరు ప్రతికూలం - రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఏం జరగనుందో?**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: పోలింగ్ పట్టుమని పది రోజులు కూడా లేదు, ఈసారి ఎలాగైనా విజయం సాధించాలని ఇరు వర్గాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. ప్రచారం ముమ్మరంగా సాగుతున్న సమయంలో గ్రామస్థాయిలో ఉన్న నాయకులను తమ పార్టీల వైపు లాగేందుకు వైసిపి టిడిపి పార్టీలు జోరుగా కృషి చేస్తున్నాయి. అయితే ఫోల్ మేనేజ్మెంట్ లోనూ, ఇతర పార్టీల నాయకులకు గాలాలు వేయడం లోనూ టిడిపి కంటే వైసిపి జోరు మీద కనిపిస్తుంది. అవసరమనుకున్న నాయకులను పార్టీలో చేరుకునేందుకు అన్ని దారులను వెతుకుతున్నారు. ఏకంగా వారి ఇండ్ల వద్దకే వెళ్లి పార్టీలో చేరాలని, మంచి అవకాశాలుంటాయని గెలిచేది మన పార్టీని అని చెబుతూ టిడిపికి అవకాశం లేకుండా చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలోనూ ఇదే తంతు కొనసాగుతుంది. నేడు ఒక పార్టీలో ఉన్న నాయకుడు మరుసటి రోజు అదే పార్టీలో ఉంటారన్న గ్యారెంటీ లేదంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే కొందరు నాయకులతో మంతనాలు జరిపి అతి త్వరలో టిడిపి నుండి వైసీపీలో చేరేలా ఒప్పించినట్లు సమాచారం. అలాగే మరి కొంతమంది నాయకులు ఇక్కడ టిడిపి నాయకుల స్పందనను బట్టి పార్టీ మారే ఆలోచనలో నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమయ్యారు. నాయకులను పార్టీలు మార్చేందుకు ఇరు పార్టీలు బాగానే ఖర్చు చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. రాబోయే రెండు మూడు రోజుల్లో భారీగానే కొందరు నాయకులు పార్టీలు మారే అవకాశం ఉందని సమాచారం వస్తుంది. మరి చూడాలి వైసిపి గాలానికి దిక్కుతున్న ఆ టిడిపి చేపలు ఏమిటో.

**పుల్లంపేట పై ప్రత్యేక దృష్టి**

వైసీపీకి కంచుకోటగా ఉన్న పుల్లంపేట మండలంలో ఈసారి ఎన్నికల్లో మరోసారి తమ పట్టు నిలుపుకునేందుకు, వైసిపి నాయకులు టిడిపి గ్రామ స్థాయి నాయకుల నుండి మండల స్థాయి నాయకుల వరకు అందరితో చర్చలు జరుపుతూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే కొందరితో మంతనాలు జరపగా వారు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. మరి కొందరైతే అనేక సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్న తమకు సరైన ప్రాధాన్యత లేదని అసంతృప్తిగా ఉన్న నాయకులను, ప్రస్తుతం పని చేస్తున్న తమను పట్టించుకోవడంలేదని అసంతృప్తిగా ఉన్న నాయకులను టార్గెట్గా చేసుకొని వైసిపి నాయకులు మంతనాలు జరుపుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పుల్లంపేటలో వైసిపి వైభవం కోల్పోకుండా చూసుకునేందుకు ఎంత ఖర్చైనా పెట్టేందుకు, ఎవరినైనా కండువా మార్చేందుకు వైసిపి పావులు కదుపుతుంది. మరి చూడాలి వైసిపి వారి ప్రయత్నాలను టిడిపి అడ్డుకుంటుందో లేక చేతులెత్తేస్తుందో వేచి చూడాలి..

## ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తంబళ్లపల్లి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. గురువారం బి. కొత్త కోట నగర పంచాయతీ పరిధిలోని పోకనాటివీధి, బంగ్లావీధి, బైపాస్ రోడ్డు, ప్రాంతాల్లో ఇంటింటా సార్వత్రిక ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. 13న జరిగే ఎన్నికల్లో రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, టిడిపి బి. కొత్తకోట పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జి కనకంటి ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్, జనసేన పార్టీ నాయకులు కిరణ్, టిడిపి నాయకులు గంజి మోహన్, రంజిత్ కుమార్, రియాజ్ అలీ ఖాన్, నాసిర్, బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటే జిల్లా కేంద్రం

మొదటిపేజీ తరువాయి

చేశారని ఆయన తెలిపారు. అంతే కాకుండా మదనపల్లె రింగురోడ్డు, చిత్తూరు రింగ్ రోడ్డులో రూ. 200 కోట్ల భూ కబ్జాలకు పాల్పడ్డారని తెలిపారు. అంతే కాకుండా రాయచోటిలో ఏమైనా అభివృద్ధి చేశాడా అని ప్రశ్నించారు. కల్లి బొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకొంటున్నాడే తప్ప అభివృద్ధి శూన్యమని తెలిపారు. ఇలాంటి దొంగ శ్రీకాంత్ రెడ్డిని పట్టుకునేందుకు పోలీసు లాంటి రాముడిని పెట్టానని తెలిపారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పోలీసు దొంగ పని పడతాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు చెమ్మర్తి జగన్ మోహన్ రాజు, టిడిపి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి, పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కడప ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి రెడ్డప్పగారి మాధవి రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఎం.పి. అభ్యర్థి భూపేష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

మొదటిపేజీ తరువాయి

పంచాయతీ నుం చి మున్సిపాలిటీ చెందినప్పటి నుంచి భూముల విలువలు కూడా పెరిగాయని దీని ద్వారా ఎంతోమంది లబ్ధి పొందాలని తెలిపారు. అలాగే మహిళలకు కుట్టుమిషన్లు ఉచితంగా నేర్పించి కుట్టుమిషన్లు పంపిణీ చేశామన్నారు. మున్సి పాలిటీగా జమ్మలమడుగు మారినప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు పట్టుబడి తెప్పించి ప్రజలకు అందజేశామన్నారు. 3 సార్లు ఎమ్మెల్యేగా ఉండి జమ్మలమడుగు నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల మున్సిపా లిటీ కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మరియు మండలంలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి చేయాలో పరిశీలించి ప్రతి ఒక్క పని తప్పకుండా పూర్తి చేసి ప్రజలకు మెరుగను లబ్ధి చేశానన్నారు నేను చేసిన అభి వృద్ధి చూసి ఈ సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, బిజెపి నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## అధికారం కోసమే చంద్రబాబు అపద్దాలు

మొదటిపేజీ తరువాయి

గెలుపించాలని కోరారు ఎన్నికల సమయంలో మనంవేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలి , భరోసా కల్పించేలా ఉండాలి. అలాంటి భరోసా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కలిగింది. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అమలుచేసిన నవరత్న పథకాలతో ప్రతీ ఇంటా వెలుగులు ప్రసరించారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు%-%నేడు వంటి పథకాలతో పేదకుటుంబాల చదువుకు భరోసా కలిగింది. వైయస్ఆర్ రైతు భరోసా కింద రైతన్నలకు ఏటా పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందుతోందిజగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడప నియో జకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న ఎస్.బి.అంజాద్ బాషా కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరాను.ఈ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో నాయకులు, డిప్యూటీమేయర్లు,కార్పొరేటర్లు,రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, మండల అధ్యక్షులు,జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు కమిటీ సభ్యులు, మహిళా నాయకురాలు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## బత్యాల సమక్షంలో టిడిపిలోకి 100 కుటుంబాలు

**టిడిపిలో చేరిన నడిమి సిద్దవరం, ఓబిలి వైకాపా శ్రేణులు**



పెనగలూరు, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు సమక్షంలో వారి చేతుల మీదుగా కండువా వేయించుకుని గురువారం నాడు పెనగలూరు మండలం నడిమిసిద్ధవరం గ్రామంలో శింగనమల శివకుమార్ మరియు ఓబిలి గ్రామంలో హబీబ్, బాబు, జడా చిన్నయ్య గార్ల ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు సుమారు 100 కుటుంబాల వారు స్వచ్ఛందంగా వైకాపాను వీడి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా అందరికీ పార్టీ కండువా కప్పి బత్యాల ఆహ్వానించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది టిడిపి ప్రభుత్వం అని , ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని, ప్రతి ఒక్కరు కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిద్దవరం వేంకటేశ్వర రెడ్డి, బండారు రత్నసభాపతి ప్రియ శిష్యుడు శింగనమల యానదయ్య, కంబాలకుంట లక్ష్మినరసయ్య, పల్లంపాడు సుబ్బరాయుడు, రాజుగుంట మాజీ ఎంపీటీసీ నానబాల నాగార్జున, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కె. వెంకటసుబ్బయ్య యాదవ్, లోకేష్, సోమేసుల కృష్ణయ్య, చలపతి, నరేష్, సురేష్, పఠాన్ బషీర్, మురగుట్ల ఈశ్వరయ్య, శివ, హరీష్, కత్తి సుబ్బరాయుడు, మాలే రామకృష్ణ, కాకి శ్రీరామ్ ఇంకా పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

## ఎన్నికల ప్రచారంలో డాక్టర్ సుధ



బద్వేలు మేజర్ న్యూస్: నాడు నేడు పథకం ద్వారా మారిన పాఠశాలల రూపురేఖల మహిళల అభివృద్ధి కోసం జగనన్న కృషి వైసిపి పాలనలోనే బద్వేల్ అభివృద్ధి 50 వేల ఓట్ల మెజార్టీతో బద్వేల్ వైసీపీ గెలుపు వైసిపి పాలన మెచ్చుకుంటున్న ప్రజానీకం ఎన్ని పార్టీలు ఏకమైన వైసీపీ గెలుపును ఆపలేరు నిమ్మకాయల సుధాకర్ రెడ్డిస్వాతంత్రం వచ్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేసి చూపించాడని బద్వేల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు. గురువారం బద్వేల్ మున్సిపాలిటీ లోని విద్యానగర్, రిక్షా కాలనీ అలాగే గోపవరం మండలంలోని శ్రీనివాసపురంలలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పథకాలను వివరించారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సచివాలయాల ఏర్పాటుచేసి ప్రభుత్వాన్ని ప్రజల వద్దకే తెచ్చాడని పేర్కొన్నారు గ్రామాలలో నే ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి అత్యవసర చికిత్సల కోసం పట్టణాలకు వెళ్లకుండా గ్రామాలలోని వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి వైద్యాన్ని అందిస్తున్న ఏకైక ప్రభు త్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధకు, ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గోపవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, మండల మాజీ అధ్యక్షురాలు సరస్వ తమ్మ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ గోపవరం ప్రభాకర్ రెడ్డి, యూత్ లీడర్ సుధాకర్ రెడ్డి, గోపవరం సర్పంచి లక్ష్మీదేవి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు సాంబశివరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,, జేసి ఎస్ కన్వీనర్ దాసరి పుల్లయ్య గోపవరం ఎస్సీ సెల్ మండల కన్వీనర్ తిరుపాలు, దళిత నాయకులు కూకట్లపల్లి మురళి బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచి గుమ్మడి నరసింహులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

## వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



గాలివీడు,(మేజర్ న్యూస్) వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఐదేళ్లలో మనకు ఏమి మంచి జరిగిందో గుర్తు చేసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి నీ,ఎంపీ మిథున్ రెడ్డి లను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. గురువారం మండలంలోని గోరాన్ చెరువు,గాలివీడు గ్రామాల్లో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే సోదరుడు గడికోట సుదీప్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేద మూర్తి రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ యదుభూషణ్ రెడ్డి, మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మొహియుద్దీన్ (ఎస్ కె) మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ భూషణ్ రెడ్డి మాజీ ,వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి,స్థానిక వైసిపి నాయకులు చిన్న రెడ్డి,మధు సూధన్ రెడ్డి,వెంకటాద్రి, బ్రహ్మానంద రెడ్డి తదితరులతో కలిసి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. వైఎస్ఆర్ సిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట ఎంపీగా పీవీ మిథున్ రెడ్డిని, రాయచోటి ఎమ్మెల్యేగా గడికోట శ్రీకాంత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆర్ రమేష్ కుమార్ రెడ్డి కోరడం జరిగింది. అనంతరం ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజలకు నమస్కారం చేస్తూ ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని కూడళ్లలో ప్రజలతో కలిసి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఐదేళ్ల లో మనకు ఏమి మంచి జరిగిందో చూడాలని ప్రజలను కోరారు. జగన్ ఇచ్చిన పథకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగా యని వివరించారు. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ నేతలు డబ్బు, మందు ఆశ చూపి ఓట్లెయిం చుకోవలని చూస్తున్నారని వారి మాయలో పడకుండా ఉండాలని సూచించారు. అనంతరం తూముకుంట, ప్యారం పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం టిడిపిని గెలిపించాలి

## టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం టిడిపిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మునిసిపాలిటీ పరిధిలోని 33వ వార్డు ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, పవర్ హౌస్ రోడ్డు ప్రాంతాల నందు ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు, ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాలు, పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. కావున ప్రజలు గమనించి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ల నారా యణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, వియస్ ముక్తియార్, తెదేపా మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, జనసేన నాయకులు జిలానీ బాష, పత్తి శివ కళ్యాణ్, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ షేక్ అమీర్ బాషా, షేక్ మేస్త్రి బాషా, షేక్ సత్తార్, రాము, చౌదయ్య, నరసింహ, గోవిందమ్మ, అబ్దుల్ రహీమాన్, గొల్లపూరి గోవిందమ్మ, సువర్ణ, వెంకట లక్ష్మీ పాల్గొన్నారు.

# నమ్మించి.. నట్టేట ముంచారు

## మారెడ్డి లతా రెడ్డి,మారెడ్డి రామ్ రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రజలను నమ్మించి నట్టేట ముంచిందని, నిరుద్యోగ యువతను మోసగించి. మాటల్లో ముంచి నయవంచనకు గురిచేసిందని. ఐదేళ్ల పాలనలో నిరుద్యోగుల ఆశలను ఆవిరి చేసిందని పులివెందుల, వేముల మండలాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి మారెడ్డి లతా రెడ్డి, కుమారుడు మారెడ్డి రామ్‌రెడ్డి, తమ్ము డు మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం వేముల, పులివెందుల మండలాల్లోని సిద్దంరెడ్డి పల్లె, ఎద్దులయెని, బొగ్గుడుపల్లె, బసిరెడ్డి పల్లె గ్రామాల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యేగా బీటెక్ రవిని, కడప ఎంపీగా భుపేష్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, వేముల మండల టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3వ వార్డులో టీడీపీ ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి గారికి మద్దతుగా నేడు మునిసిపల్ పరిధిలోని 3వవార్డు వై ఎం ఆర్ కాలనీ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓట్లేయమని ప్రచారం చేస్తున్న వరదరాజులరెడ్డి సోదరులు నంద్యాల భార్గవ రెడ్డి, నంద్యాల ప్రసాద్ రెడ్డి, నంద్యాల ప్రసాద్‌రెడ్డి నంద్యాల హనుమంతరెడ్డి ఇంటి ఇంటి ప్రచారం లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు వార్డు కౌన్సిలర్ జంబాపురం వెంకటలక్కి రామాంజనేయులు రెడ్డి, శివశంకర్ రెడ్డి పాటకోట వెంకటరామిరెడ్డి సుబ్రహ్మణ్యం సుదర్శన్రెడ్డి రిటైర్డ్ లెక్చరర్ దస్తగిరి జయరామిరెడ్డి నరాల భాస్కర్ రెడ్డి దండిశ్రీను ద్వారకా సుధాకర్ యాదవ్ ఆచారి జనసేన కార్యకర్తలు పెద్దాయన అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల అభ్యున్నతి వైఎస్సార్సీపీతోనే సాధ్యం

## ఆత్మీయ సమ్మేళనంలో ప్రముఖుల వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ ప్రభుత్వం లోనే ముస్లిం మైనారిటీలు అన్ని విధాల అభివృద్ధికి చెందడానికి ఆస్కారం ఉందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం స్థానిక సిఎస్ఐ ఫంక్షన్ హాల్ నందు ఏపీ ఎండిసి చైర్ పర్సన్ గుండ్లూరి షమీం అస్లాం ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్ బాషా, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీ ముల్లా, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ ఆజాం, జింకా వెంకటా చలపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మోడీ వర్సెస్ జగన్ మధ్య ఎన్నికలు జరుగు తున్నాయిన్నా యనే విషయాన్ని ముస్లిం మైనారిటీ లు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలను చంద్ర బాబు ఒక్కడే ఎదుర్కొనలేక పవన్‌తో చేతులు కలిపిన ఓడించడం సాధ్యం కాక బిజెపితో జత కట్టడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో వైసీపీని ఓడించేం దుకు టిడిపి జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీలన్ని ఏకమ య్యాయని నిప్పులు చెరిగారు. ఈ నాలుగు పార్టీల లక్ష్యం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమేనన్నారు. 9 ఏళ్ళ టిడిపి పాలనలో చంద్రబాబు మైనార్టీలకు రిజర్వేషన్లు ఇవ్వ లేదని వారి అభివృద్ధికి అండగా నిలిచిన దాఖలాలు లేవ న్నారు. అనంతరం షమీం అస్లాం మాట్లాడుతూ కేవలం జగన్మోహన్ రెడ్డి పాలనలో మాత్రమే మైనార్టీలు వారి పిల్లలను చదివించుకొనేలా అన్నివిధాల సహకారం అందించారని, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి అండగా నిలబడ్డారని తెలిపారు. మైనార్టీల పిల్లలు చదువు కోవడం ద్వారా వారి భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పక్షపాతిగా అన్ని విధాల ముందుకు తీసుకు వెళ్లడానికి తాను ముందు ఉంటానన్నారు. ప్రతి మైనారిటీ కుటుంబం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా మాట్లాడుతూ వైసిపి తోనే ముస్లింలు ఆర్థికంగా, సామాజి కంగా రాజకీయంగా ఎదిగారన్నారు. కార్యక్రమం లో నూర్ బాషా సంక్షేమ సంఘం నాయకులు ఖాదర్ వలి,మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా, సలీం, కరిముల్లా,ఇర్ఫాన్ ఖాన్, రఫీ, మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రియాజ్, శ్రీచందు, జేసిఎస్ కన్వీనర్ బావాజాన్, మైనార్టీ ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ఆధ్వర్యంలో గోపవరం గ్రామం నందు జరిగిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్ ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతరెడ్డి మండల కన్వీనర్ బోడేల బాబుల్ రెడ్డి స్థానిక నాయకులు లక్ష్మణ్ జగదీష్ అంజి రమణ సుబ్బయ్య బాలు కాసానిరామిరెడ్డి సుబ్బారాయుడు సుదర్శన్ భాస్కర్ నరసింహులు రాముడు హరిట్యాన్ కర్ శ్రీను డిష్ బాషా పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైకాపా రావాలి:ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



కలసపాడు మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజకవర్గం పరిధిలో కలసపాడు మండలంలో మహానంది పల్లె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఐదేళ్ల కాలంలో వైయస్సార్ సిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రస్తుత మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ప్రచారాన్ని కొనసాగించారు. బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి దాసరి సుధ, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , జడ్పీటిసి గురువు రెడ్డి, ఎంపీపీ నిర్మల నారాయణ, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, సగిలి సుదర్శన్, జేఏసీ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి , వైసిపి నాయకుడు దేవసాని శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, తిరుమల్ రెడ్డి, తామసు సామేలు, గంగరాజు భాస్కర్ రెడ్డి ముని రెడ్డి రెడ్డి, పుల్లారెడ్డి, గోవిందరెడ్డి, పెద్దిరెడ్డిశ్వర్ రెడ్డి, ఎడపల్లి శ్రీను, సర్పంచి సంజీవ్రాజ్ పుల్లారెడ్డిపల్లి సర్పంచ్ అబ్రహంలు పాల్గోన్నారు.

## కార్మికుల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం!



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఇసుక, సిమెంట్ ధరలు విపరీతంగా పెంచి భవన నిర్మాణ కార్మికులకు పనుల లేకుండా చేసి, వారి కుటుంబాలను పస్తులుంచడమే వైసిపి ప్రభుత్వం అన్నారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమనిధికి నిధులు కేటాయించాయన్నారు. 1970 కోట్లరూపాయిల సెస్ డబ్బును స్వాహా చేసిన జగన్మోహనరెడ్డి సైకో పాలనకు స్వస్తి చెప్పి, భవన నిర్మాణకార్మికుల బోర్డు పునరుద్ధరణ చేస్తూ, అసంఘటిత కార్మికులకు కూడా చంద్రన్న బీమా వర్తించేలా మేనిఫెస్టో ప్రకటించిన చంద్ర బాబునాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కడప పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అ భ్యర్థి సి.భూపేష్ రెడ్డిని సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి, మెజారిటీతో గెలిపించా లని నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో పట్టణ శివార్లలోని భవన నిర్మాణకార్మికులను కలసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుద ర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంక టసుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్ప యాదవ్, కడప పార్లమెంటరీ టిడిపి యస్టీసెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహాలు పాల్గోన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విస్తృత ప్రచారం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నియోజక వర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల తరపున వారి కుటుంబీకులు నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచార నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో జమ్మలమడుగు నియోజక వర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి మరియు కడప పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఎంపి అభ్యర్థి చదిపి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి తరుపున చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి మన ఆదినారాయణ రెడ్డి కి కమలం గుర్తు పైన సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి కి సైకిల్ గుర్తుపైన మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి జంబా పురం రమణారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సింగంరెడ్డి నాగేశ్వర రెడ్డి, పెద్దముడియం మండలం బిజెపి అధ్యక్షుడు ధనిరెడ్డి కొండారెడ్డి , గూడెంచెరువు గ్రామ కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు, జమ్మలమడుగు మండల ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు .

**FormatC-1**
**(for candidate to publish in News papers ,TV)**
**Declaration about criminal cases**
(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in WP(Civil)No.536 of 2011(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **RAVEENDRA ANDE S/o. VENKATAIAH,**D.No. of 29/50-1, **BHUMAYAPALLI VILLAGE, S MYDUKUR, YSR KADAPA DISTRICT, ANDHRA PRADESH**
Name of political party : **Samajwadi Party**
Independent candidates should write "Independent" here)
Name of Election : **Assembly Elections 2024**
*Name of Constituency : **133- MYDUKUR, ASSEMBLY CONSTITUENCY**
I, **RAVEENDRA ANDE** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| S.No. | Name of Court | Case No. & dated | Status of Cases(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 01.<br>ed | J.F.C.M, Mydukur | CC.NO 980/ 2022 | For Appearance | U/S 143,188,189,353 r/w. 149 I.P.C and 7(1) CLA Act, 1932. He along with others raised slogans and assault-police and obstructed their duties on06-03-2021 at 12:30 AM in front of Mydukur U/G P.S Main gate, Mydukur. |
| 02. | J.F.C.M, Mydukur | C.C. No. 349/ 2022, | For Appearance | U/S 147,188,341, r/w 149 I.P.C The accused were formed into unlawful assembly with common intention to remove the flexi of YSRCP and obstructed free flow of traffic and general public in the road. |
| 03. | Asst.Sessions Judge, Proddatur | S.C. No. 380/ 2018 | Trail | U/S 147, 148,448, 427,324, ,307,379, 153-A,120-B R/W 149 IPC He Along with others into unlawful assembly with deadly weapons with like roads and sticks with conspiracy and trespassed into the shops and damaged |

(B)Details about cases of conviction for criminal offences

| S. No. | Name of Court& date(s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency

**Note:-** 1.The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters. 2.The matter in newspapersshall be published infont size of atleast12. 3.Details should be given separately for each case in separate rows.4 If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her. 5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases inFormatC-4 along with the account of electionexpenseswithing30daysofdeclarationofresultofelection. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

**Sd/-RAVEENDRA ANDE S/o. VENKATAIAH, 133- MYDUKUR, ASSEMBLY CONSTITUENCY**

# సకల జనుల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

## జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి



వీరబల్లి మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని జడ్పీ చైర్మన్, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వీరబల్లి. మండల పరిధిలోని గురప్ప గారి పల్లె గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రచారం కోసం విచ్చేసిన జడ్పీ చైర్మన్ ఆకేపాటికి, వైఎస్ఆర్సిపి నాయకులకు స్థానిక గ్రామంలోని నాయకులు కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ, పూలు జల్లుతూ, గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి గడప గడపకు ఆకేపాటి వెళ్లి ఒకటి పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారికి,రెండు అసెంబ్లీ అభ్యర్థి అయినా నాకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేపించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అన్న చెప్పారంటే.. చేస్తారంతే అనే కొండంత నమ్మకం ప్రజల్లో ఉందని తెలియజేశారు. సంక్షేమంతోనే రాష్ట్రంలోని మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం 130 సార్లు బటను నొక్కారని గుర్తు చేశారు. జగనన్న కోసం మీరు ఎంపి అభ్యర్థికి ఒకసారి, ఎమ్మెల్యే అభ్యర్థి ఒకసారి వంతున రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు , ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజ్య సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి రాజంపేట నియోజవర్గం యువ నేత గాలివీటి మదన్ రెడ్డి ధర్మారెడ్డి వీర్ నాగిరెడ్డి వివేకానంద రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్సీపి మండలం నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు కావాలంటే

# సీఎంగా జగన్ కావాలి

## కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు మేజర్న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో చియ్యవరం పంచాయితీ జంగిటివారిపల్లి, మొలకలపోడు, మురముట్ల పల్లి,నందు మరొకమారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పీవీ మిథున్ రెడ్డి బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ (3) కోడూరు శాసనసభ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ (1) పై ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ మన ప్రభుత్వంలో గడిచిన ఐదు సంవత్సరాల్లో అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరిస్తూ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ఒక్కసారి మనమందరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరలా గెలిపించుకొని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,సర్పంచ్ హరి క్రిష్ణ రెడ్డి,రామకృష్ణ, ఎంపీటీసీ బండారు మల్లి, జంగిటి చలపతి,రమణ, కొవ్వూరు నారాయణ, శ్రీధర్,కొరెడ్డి సిద్దయ్య, హరీష్, జనార్దన్ రాజు, క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, గ్రామస్థులు వైఎస్ఆర్సిపి యువత,నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# మోడీ, జగన్, బాబులు రాయలసీమకు ద్రోహులు

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్న్యూస్: మోడీ, జగన్, చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం, మోసం, చేశారని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమకు బిజెపి శనిగ్రహంలా, జగన్, బాబులు రాహుకేతువులుగా దాపురించారన్నారు. వీరి పాలనలో రాయలసీమకు నవమోసాలు జరిగాయన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేకహోదా, రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదన్నారు. కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు, దుగ్గరాజపట్నం ఓడరేవు నిర్మాణం ఊసే లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రారంభించబడిన మన్నవరం విద్యుత్ పరికరాల కర్మాగారం మోడీ పాలనలో మూతపడిందన్నారు. కడప-రాయచోటి-మదనపల్లి-బెంగళూరు నూతన బ్రాడ్గేజ్ రైలు మార్గం పనులు నిలిచిపోయాయన్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లైనా కృష్ణానది యాజమాన్య బోర్డు తెలంగాణా నుంచి రాయలసీమకు రాలేదని ఆవేదన వెలిబుచ్చారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు ఏదో ఒక దానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలి, కానీ వీరి పాలనలో ఏర్పాటు కాలేదన్నారు. తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు లేక పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆ మూడు పార్టీలను ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని తులసిరెడ్డి అన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా విధులు నిర్వహించాలి

## ఎస్పీ సిద్ధార్థ కౌశల్



ఒంటిమిట్ట, మేజర్న్యూస్: నిర్వహించబోయే శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణం ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహణ జరిగేందుకు సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన పోలీస్ సిబ్బంది ఇప్పటి నుంచే కార్యాచరణ చేసి ముందస్తు వ్యూహం ప్రకారం విధులు నిర్వహించాలని గురువారం ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ప్రసంగిస్తూ ఎన్నికల సమయం ఎక్కువగా లేనందువల్ల రెండు మండలాలకు చెందిన పోలీసు సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించి పకడ్బందీగా మండలాల్లోని గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మేమున్నాము అంటూ వారికి పూర్తి భరోసా ఇవ్వాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి ఎన్నికల నిర్వహణపై గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా ముందస్తుగా ప్రణాళిక ప్రకారం భద్రతలను కలిగించాలన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు చెందిన పోలీసులకు ఆయన దిశా నిర్దేశితం తెలియజేశారు. సమస్యాత్మక పొజిషన్లో ఉండే పోలింగ్ కేంద్రాలను, గ్రామాలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను గమనించి ప్రత్యేక నిఘా పెట్టి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. మద్యము ,నగదు చూపించి ఓటర్లను ప్రలోభ పెడితే కఠిన చర్యలు తప్పన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసులను ఆదేశించారు. పోలీసు వ్యవస్థ గ్రామాల్లోని ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకుని ముందస్తు సమాచారాలను సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినచో వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కంటికి రెప్పలా ప్రజలను కాపాడాల్సిన మహోన్నతమైన బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉందని ఈ సందర్భంగా ఆయన సమావేశంలో ఇరు మండలాల పోలీసులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ షరీఫ్, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమ రాజు, ఒంటిమిట్ట, సిద్దవటం సబ్ ఇన్స్పెక్టర్లు మధుసూదన్ రావు, పెద్ద ఓబన్న, ఇరు మండలాల పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ముస్తాక్ హుస్సేన్



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ దివంగత డాక్టర్ దాదాసాహెబ్ తనయుడు ముస్తాక్ హుస్సేన్ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముస్తాకు హుస్సేన్ గత పది సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో చురు కుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు. ముస్తాకు హుస్సేన్ తండ్రి దివంగత డాక్టర్ దాదాసాహెబ్ మొదటి నుంచి టిడిపి పార్టీలో ఉంటూ 1985వ సంవత్సరంలో రాయచోటి నియోజ కవర్గానికి తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపో యారు. అనంతరం 1986లో ఉర్దూ అకాడమీ చైర్మన్గా పనిచేశారు. అంతేకాకుండా సెంట్రల్ హజ్ కమిటీ మెంబర్గా కూడా పనిచేశారు. అప్పటి నుంచి ఇప్పటిదాకా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో ముస్తా క్ హుస్సేన్కు టిడిపి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. దీంతో రాయ చోటి లో టిడిపి మరింత బలోపేతం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాయచోటి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీలు అధికంగా ఉండడం, ముస్తాక్ హుస్సేన్ ముస్లిం మైనార్టీ వర్గం కావడంతో టిడిపికి పూర్వ వైభవం వస్తుందని మేధావులు భావిస్తున్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయక పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ముస్తాక్ హుస్సేన్ తెలిపారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి అందజేసిన టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడులకు,అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు,పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, రాయ చోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని తిరువెంగళాపురం, ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన బొజ్జ రోశన్నని గెలిపించాలని ఆయన తమ్ముడు బొజ్జ చిన్నయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని బొజ్జ రోశన్నను గెలిపించాలని కోరారు. మే నెల 13 వ తేదీన జరుగు ఎన్నికలలో కమలం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.రమేష్, మాజీ ఎంపిటిసి రవి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదరణలో అన్నదానం



కడప సిటి మేజర్న్యూస్: బి ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాతరిమ్స్ లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో గురువారం బీమ నాగేశ్వర రెడ్డి 7 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు ఇందులో భాగంగా మిగిలిన ఆహారాన్ని బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్మెంట్ సొసైటీ (బిసి ఎల్ డి ఎస్) అధ్యక్షులు సి హెచ్ విజయ బాబు ఆధ్వర్యంలో కొత్త రిమ్స్ లో 250 మందికి అన్నదానం చేశారు ఇందులో ఆదరణ సెంటర్ మేనేజర్ అనూష బేబమ్మ , సిబ్బంది నరసింహ, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు

## కూటమి గెలుపు ఖాయం

### పుల్లంపేట మండలంలో భారీ మెజార్టీ తధ్యం
### జోరుగా కూటమి ఇంటింటి ప్రచారం



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలంలో తెలుగుదేశం, జన సేన, బిజెపి, ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహిం చారు. రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో జాగువారిపల్లి పంచాయతీలోని సాధువారిపల్లి గ్రామంలో నుండి ముక్కా విశాల్ రెడ్డి సతీమణి రిషికా రెడ్డి నాయకత్వంలో ప్రచారం మొదలు పెట్టి ఇంటింటికి తిరిగి కూటమి ఉమ్మడి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ కి గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయు డు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలి జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ చుండు ఈశ్వర్ నాయుడు,తురక పద్మాకర్ రెడ్డి, తురక ప్రకాష్ రెడ్డి, రంగారెడ్డి, సురేందర్ రెడ్డి,నందవరం అజయ బాబు, మాజీ మండల అధ్యక్షులు పోలూరు కృష్ణమ నాయుడు, కేసీనేని నారాయణ నాయుడు, లింగుట్ల వెంకటరమణ, విజయ్ కుమార్ చౌదరి,నీలి ఈశ్వరయ్య, కావుటూరు నాగేశ్వర్ నాయుడు, సుదర్శన్ నాయుడు, జనసేన నాయకులు, కటికం మణి, వెంకట రాయుడు, కొండేటి చెంగయ్య,రమణయ్య ఎస్సీ నాయ కులు కొండంపల్లి మల్లి, మణికంఠ, తెలుగుదేశం బిజెపి జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కడప స్టీల్ ప్లాంట్ ను శంకుస్థాపన ప్లాంట్ గా మార్చారు

### ఏపీ న్యాయ యాత్రలో ఏపీసిసి చీఫ్ షర్మిల రెడ్డి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : వైయస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి చంద్రబాబు ఒకసారి, జగన్ రెండుసార్లు భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేశారే తప్ప నిర్మాణంలో ఎటువంటి అభివృద్ధి లేదని అది స్టీల్ ప్లాంటా శంకుస్థాపన ప్లాంటా అంటూ టిడిపి వైసిపి పార్టీలను ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. ఎర్రగుంట్ల మండలంలోని ఆర్టీపిపి కాలనీ,చిలమకూరు, యర్రగుంట్ల నగర పంచాయతీలో నిర్వహించిన ఏపీ న్యాయ యాత్రలో వైఎస్ షర్మిలా రెడ్డి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ వైసిపి టిడిపి బిజెపి ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుపుతున్నాయని ఏద్దేవా చేశారు. బిజెపి అధికారంలో ఉంటే ఆర్టీపిపిని కూడా ఆదాని, అంబానీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తారని విమర్శించారు. జగన్ పాదయాత్రలో భాగంగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చ లేదని, జగన్ మాట తప్పి మడమ తిప్పాడని జగన్ పై ఘాటు విమర్శలు చేసింది. ఏళ్ల తరబడి ఇక్కడే పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు 8 వేలకు తొమ్మిది వేలకు పని చేస్తుంటే, బయటి వారిని ఇక్కడ ఎలా పర్మనెంట్ చేస్తారు, ఇది అన్యాయం కాదా అంటూ ప్రశ్నించింది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసింది జగన్, చంద్రబాబు కాదా అని ప్రశ్నించింది. బిజెపి మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ మాట తప్పలేదా అంటూ విమర్శించింది. ఆర్టిపిపి సమస్యలపై కాంట్రాక్టు యూనియన్ నాయకులు షర్మిలా రెడ్డి కి వినతి పత్రాన్ని అందించారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు హక్కును విని యోగించుకోవాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి జమ్మలమడుగు కాంగ్రెస్ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డిని, కడప ఎంపీగా తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించింది. ఈ యాత్రలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్య శర్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు జిల్లా కార్యదర్శి మనోహర్, సిపిఐ,సిపిఎం అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వలస నాయకులతో ఒరిగేదేమిటో?

### ఉన్నవారినే ఆదరిస్తే సరిపోదా? - వలసల పై పెట్టే ఖర్చుతో ఓట్లు రాలతాయా!
### ప్రత్యర్థి పార్టీలపై ఒత్తిడి కోసమేనా?

పుల్లంపేట,మేజర్ న్యూస్ : ఇంట్లో వారికి అన్నం పెట్టలేరు కానీ పక్కింటి వారికి బిర్యానీ పెడతాం అనేలా పరిస్థితి తయారయింది పుల్లంపేట మండలం లోని రాజకీయ పార్టీలు తీరు. అనేక సంవత్సరాలుగా పార్టీలో ఉన్న వారిని నిర్ల క్ష్యం చేస్తూ, వారిని పట్టించుకోకుండా నానా ఇబ్బందులు వారిని పట్టించు కోకుండా వ్యవహరిస్తూ పక్క పార్టీల నుండి వచ్చే నాయకుల కోసం నానా విన్యా సాలు చేస్తున్నారు. పోనీ అలా వచ్చే నాయకులకు పట్టుమని పది ఓట్లు అన్న ఉంటాయా అంటే అదీ లేదు. పేరుకు పెద్ద పెద్ద పదవులు ఉంటాయని వారిని పార్టీలో చేర్చుకుంటే వారి వెంట ఒక్కరు వచ్చే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదు. కేవలం పాము పెద్ద పెద్ద లీడర్లమని చెప్పుకుంటూ ఎన్నికల సమయంలో అందిన కాడికి దోచుకునేందుకే చాలామంది ప్రయత్నిస్తూ ముందుకు సాగుతుం టారు. అలాంటి పరిస్థితి పుల్లంపేట మండలంలో కనిపిస్తుంది. ఇటీవల ఒక పార్టీ నుండి మరో పార్టీలోకి చేరిన కొందరు నాయకులు చూస్తే ఇది స్పష్టంగా అర్థం అవుతుంది. కనీసం వారు పార్టీ మారేటప్పుడు పట్టుమని పదిమంది కూడా వారి వెంట పార్టీ మారకపోవడం చూస్తుంటే మరి వారి విలువ ఏమిటో ఇట్టే అర్థం అవుతుంది. ఈ విషయం చేర్చుకుంటున్న నాయకులకు తెలిసిన కేవ లం అవతల పార్టీ నాయకుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు మాత్రమే ఇలా వలసలను ప్రోత్సహిస్తున్నారు. ఉన్న పార్టీలోని నాయకులు అనేక సంవత్సరాలుగా గ్రామాలను అంటిపెట్టుకొని పనిచేస్తుంటే వారికి మాత్రం ఎటువంటి భరోసా ఇవ్వకుండా రాజకీయాలు చేస్తూ, బయటి నుంచి వచ్చే వారిని నమ్ముకుంటే మొదటికే మోసం వచ్చే అవకాశాలు ముందుగా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జంపు జిలానిలా ట్రెండు నడుస్తుండడంతో ఎవరు ఏమి ఆఫర్ ఇస్తారా అని కొందరు బిల్డప్ నాయకులు ఆశ గా చూస్తున్నారు. అమ్మకు అందం పెట్టలేని వారు పిన్నమ్మకు బంగారు గాజులు కొన్ని ఇస్తారా అనే సామెత లాగా, పార్టీలో ఉన్న నాయకులను నమ్ముకుంటే నాలుగు ఓట్లు పడతాయి కానీ, పక్క పార్టీల నాయకులను నమ్ముకుని ఓట్లు పడతాయి అనుకుంటే మాత్రం భ్రమే. ఎందుకంటే ప్రస్తుతం ప్రజలు ఏ నాయకుడి మాట విని ఓటు వేసే పరిస్థితి కనిపించడం లేదు. కేవలం పోలింగ్ ఒకరోజు ముందు జరిగే తంతుతోనే ఎలక్షన్లో ప్రజల మైండ్ సెట్ నిర్ణయం తీసుకుంటుందని పలువురు తెలియజేస్తున్నారు. కావున నాయకులు ఇతర పార్టీల నాయకులపై దృష్టి పెట్టడం మానేసి ఉన్న పార్టీల నాయకులను పోలింగ్ రోజు వరకు పక్కవైపులు చూడకుండా కాపాడుకుంటే మంచిదని పలువురు హితవు పలుకుతున్నారు.

## వైసిపి కంచుకోటను బద్దలు కొడదాం

మొదటిపేజీ తరువాయి



నా తల్లిదండ్రులు అయితే రాజకీయ జన్మ ఇచ్చినది చంద్రబాబు నాయుడు అని ఆయన తెలిపారు. అనంతరం పార్లమెంటు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేను గతంలో సీఎంగా పనిచేసినప్పుడు రాయచోటికి అనేకసార్లు వచ్చానని ప్రస్తుతం ఈ ప్రభంజనం చూస్తుంటే టిడిపి బిజెపి కూటమి గెలిచిపోయిందని ఆనందంగా ఉందన్నారు. ఈనెల 13 న ఇదే ఉత్సాహాన్ని ప్రతి ఒక్కరూ చూపి టిడిపి బిజెపి కూటమికి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 15 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటికి ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు. కడప నుంచి రాయచోటి మీదుగా బెంగళూరు రైల్వే లైను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , ఎంపీ మిధున్ రెడ్డి క్యాన్సిల్ చేపిచ్చి కడప నుంచి పులివెందుల మీదుగా బెంగళూరుకు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఎంపీ మిధున్ రెడ్డి ఇసుక మాఫియా, భూమాఫియా, గ్రానైట్ మాఫియా, ఖనిజం మాఫియా ద్వారా కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆయన సూచించారు. పుంగనూరులో రామచంద్ర యాదవ్ సొంత పార్టీ పెట్టుకుని ప్రచారం చేస్తుంటే ఆయన కారులను కాల్చడం చాలా దారుణం అన్నారు. దౌర్జన్యాలు చేసేవాడు కావాలా, ప్రజలకు సేవ చేసేవాడు కావాలా ప్రజలే మీరే నిర్ణయించాలని ఆయన సూచించారు




## మైనార్టీలకు టిడిపి అండ

### ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున మైనార్టీలు చేరిక



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవుతానే రైల్వేకోడూరులో షాదీ ఖానా ఏర్పాటు జరుగుతుందని రూపానంద రెడ్డి తెలిపారు. టిడిపి హయాంలోని మైనార్టీలకు మేలు జరిగిందన్నారు. మైనార్టీ లో ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు కూటమి ప్రభుత్వం పరిష్కారం చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్, సయ్యద్ అబ్దుల్ రహీం, సయ్యద్ హబీబ్, హబీబుల్లా ముబారక్, టిడిపి ఖాదర్బాషా, మదర్ భాష, జమీర్ అక్బర్ బాషా, మస్తాన్, రెహమాన్, అస్మత్ భాష, మైనార్టీ ముస్లిం మహిళా నాయకు రాలు సయ్యద్ మెహతాజీ బేగం తదితరులు పాల్గొన్నారు. కొత్తకోడూరు, రాఘవరాజుపురం గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు చేరిక..కాపు సేన నియోజకవర్గ ఇన్‌చార్జి సుంకర రవి టిడిపిలో చేరారు. దివంగత మాజీ ఎంపీ గుణిపాటి రామయ్య కుమారుడు గునుపాటి కిరణ్, టిడిపి సీనియర్ కల్లా చలపతి, అనుములగుండం చంద్రమోహన్, గునిపాటి రాయుడు తదితరుల ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..

## వైసీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని ఎర్రగుడి పాలెం లో మున్సిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి ఇంటింటి వద్ద మహిళలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. వైకా పా ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాల గురించి ముద్రించిన కరపత్రాల ను ప్రతి ఓటర్లకు అందించి వివరిస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ జగన్మో హన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డిలు వైకాపా పార్టీ తరఫున ఉన్నారని ప్రతి ఓటరు వీరికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి ఎన్డీయే కూటమిలో పలు కుటుంబాలు చేరిక



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి నుండి ఎన్డీఏ కూటమిలో పలు కుటుంబాలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆది నాయుడు సమక్షంలో కలువ కప్పుకొని పార్టీలో చేరారు చేరిన వారిలో మైలవరం మండలం వేపరాల గ్రామస్తులు అయిన ధనుంజయ్ గణేష్ ప్రసాద్ మహేష్ శంకర్ సంజీవ రాయుడు ముని కుమార్ రామప్ప శ్రీనివాసులు లక్ష్మీనారాయణ వెంకటరాముడు బాల చంద్రులు పార్టీ కండువా కప్పుకుని ఎన్డీఏ కూటమిలో చేరారు అనంతరం ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేను చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని నియోజకవర్గాన్ని జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు ఎన్డీఏ కూటమి పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలుంటుందని అన్నారు కాబట్టి ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లాగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మరోసారి జగన్మోహన్ రెడ్డి ప్రభంజనం ఖాయం : సాయి శేఖర్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏపీలో మరోసారి జగన్మోహన్ రెడ్డి ప్రభంజనం సృష్టించడం ఖాయమని 23వ వార్డు కౌన్సిలర్ గిరిజా, వైసీపీ యువనాయకులు సాయి శేఖర్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం 23వ వార్డు పరిధిలో మదనపల్లి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల గెలుపు కోసం ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజా సాయి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారంజకమైన పాలన అందించారని కొనియాడారు. ప్రజలకు మంచి చేయాలని ఆయన నిరంతరం పరితపిస్తుంటారన్నారు. ప్రజల జీవితాల్లో ఆనందం ఇలానే కొనసాగాలంటే మరోసారి జగనన్నను ఆశీర్వదించాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్విరామ కృషి చేస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు.

## వైసీపీని వీడి టీడీపిలోకి చేరిక



వేముల. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం లోని వేముల మండలం సిద్దంరెడ్డి పల్లె గ్రామానికి చెందిన దుగ్గసాని మురళి కృష్ణా రెడ్డి, దుగ్గసాని సువర్ణతో సహా పలు కుటుంబాలు గురువారం పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి సమ క్షంలో వైసీపీని విడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మారెడ్డి జోగిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు బీటెక్ రవి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

## మిట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

### స్వచ్ఛందంగా ముందుకొచ్చిన విద్యార్థులు




కురబలకోట,మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,మదనపల్లె నందు మిట్స్ కళాశాల యాజమాన్యం మరియు శ్రీదీప బ్లడ్ సెంటర్,రాయచోటి వారి ఆద్వర్యంలో గురువారం రక్తదాన శిభిరము కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసరమన్నారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానం. ఇదొక నిస్వార్థమైన చర్య, సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలి. అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. గణాంకాల ప్రకారం మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం అవుతుంది. కానీ అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తున్నారు. ఇందుకు కారణాలు చాలా ఉండొచ్చు,అయితే కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చు అనే భయంతో వెనకడుగు వేస్తున్నారు. వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తి తో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. సుమారు 130 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్,శివ శంకర్ రెడ్డి,శ్రీదీప బ్లడ్ సెంటర్,రాయచోటి,డాక్టర్ చెన్నయ్య,డాక్టర్ సాయి, మెడికల్ ఆఫీసర్, ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటి కళాశాలలో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ అంశంపై అవగాహన సదస్సు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 2,3 వ తేదిల్లో నేషనల్ అసోషియేషన్ ఆఫ్ సాఫ్ట్వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ అనే అంశం పైన రాయలసీమలోనే మొట్ట మొదటి సారిగా అవగాహన ససదస్సు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల నాస్కాంతో ఎంఓయు కుదర్చుకోవడం గొప్ప విషయమని, దీని ద్వారా విద్యార్థులకు ఉద్యోగ సాధన లో ఎంతో ఉపయోగపడుతున్నారు. ఈ సదస్సులో సీనియర్ అసోసియేట్, అకడమియా అండ్ గవర్నమెంట్ రిలేషన్స్ ఏపి అండ్ టీఎస్ బి. ప్రవీణ్ మాట్లాడుతూ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ద్వారా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగంలో ప్రపంచ కేంద్రంగా భారతదేశాన్ని ప్రోత్సహించడానికి మనం చేసే పనిలో ఆసక్తి కలిగించడానికి మంచి కంపెనీలలో ఉద్యోగాలు సాధించడానికి, మహిళా సాధికారతను గ్రహించడానికి దోహద పడుతుందన్నారు. ఐసిటి అకాడమి స్టేట్ హెడ్ దినకర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సాంకేతిక నైపుణ్యాలలో కొత్త పద్ధతులను అన్వయించుకోవడానికి సదస్సు ఉపయోగపడుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైప్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. వేంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా ప్రణాళికాబద్దంగా విధులు నిర్వర్తించాలి

### క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి




బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గ పోలీస్ అధికారులకు, సిబ్బందికి కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ సార్వత్రిక ఎన్నికలకు పోలీస్, అధికారులు, సిబ్బంది ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. గురువారం బద్వేలు ఆర్డీవో కార్యాలయం మీటింగ్ హాలులో బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్ (క్లిష్టతర/సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియ చేయాలన్నారు. కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ నోడల్ అధికారి, డి.టి.సి డి.ఎస్పీ రవికుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ బి. రాజా ప్రభాకర్, సి.ఐలు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## వైవీయూ బీఈడీ, ఎంఈడీ సెమిస్టర్ ఫలితాలు విడుదల



కడప వైవీయూ మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం బీఈడీ ఎంఈడీ 3వ సెమిస్టర్ల పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి తో కలిసి తన ఛాంబర్ లో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య సుధాకర్ ఫలితాలను విశ్లేషిస్తూ ఫిబ్రవరిలో జరిగిన బీఈడీ 3వ సెమిస్టర్ పరీక్షలకు 2,485 విద్యార్థులకు గాను 2,322 మంది హాజరయ్యారని అందులో 1,964 (84.58 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలకు 64 మంది పరీక్షలు రాయిగా 55(85.94 శాతం) మంది ఉత్తీర్ణత సాధించా రని వివరించారు. ఫలితాల విడుదల ఇందులో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డా॥ గంగయ్య, సీడీసీ డీన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్జి రామకృష్ణ జోలికొస్తే సహించేది లేదు

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి ...దళిత సంఘాల నేతల హెచ్చరిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : జడ్జి రామకృష్ణ కుటుంబం జోలికొస్తే సహించబోమంటూ దళిత సంఘాల నేతలు హెచ్చరించారు. బి.కొత్తకోటకు చెందిన దళిత జడ్జి రామ కృష్ణ కుటుంబంపై ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడి,వాహన అద్దాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళిత సం ఘాల నేతలు మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబం కొంతకా లంగా జడ్జి రామ కృష్ణ కుటుంబంపై కక్ష కట్టిందన్నారు. వరుస దాడులకు పాల్పడుతూ భయ భ్రాంతులకు గురి చేస్తు న్నారని వాపోయారు. మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, ఆయన సోదరుడు తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి జడ్జి కుటుంబంపై కక్షకట్టి,దాడులకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. 15 మంది వైసీపీ గుండాలు అర్ధరాత్రిలో జడ్జి ఇంటికెళ్లి, చంపుతామని బెదిరించ డమే కాకుండా వాహన అద్దాలను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురిచేశా రన్నారు. ఘటనపై పోలీసులకు సమాచారమందిస్తే వారు నిర్లక్ష్యంగా, అవహేళన చేసి మాట్లాడారని విమర్శించారు. పెద్దిరెడ్డి కుటుంబా నికి పోలీ సులు తొత్తులుగా మారి, ఉద్యోగం చేస్తున్నారని ఆరోపించారు. పైగా జడ్జి సోదరులకు ఆస్తి గొడవలు న్నాయని, వారికి వారే గొడవపడి వాహన అద్దాలను ధ్వంసం చేసి దాడులకు పాల్పడినట్లు చిత్రీకరించారని వివరిం చారు. జడ్జి కుటుంబానికే న్యాయం చేయకపోతే, సామాన్యులకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అనంతరం జడ్జి రామకృష్ణ మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుం బానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తన కుటుంబంపై రాజకీయ కక్షకట్టి దాడులకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. గూండాలతో దాడులు చేయిస్తూ.. భయభ్రాం తులకు గురిచేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన జోళికొస్తే పెద్దిరెడ్డి కుటుంబం తీవ్ర పరిణామాలు ఎదు ర్కోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా దాడులు చేయ డం మానుకోవాలని, లేకుంటే తాము కూడా చేయాల్సి వస్తుందన్నారు. అర్ధరాత్రిలో గూండాలను పంపి దాడులు చేయించడం పిరికిపంద చర్య అన్నారు. తన కుటుంబానికి దళిత సంఘాలు అండగా ఉన్నాయని, ఎవరూ ఏమి చేయలేరంటూ జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరోసారి జగన్ మోహన్ రెడ్డిని గెలిపించండి



వేముల. మేజర్ న్యూస్: జగన్ తోనే సంక్షేమ పాలన సాధ్యం అని,ప్రజా పాలన కోసం మరోసారి జగన్ మో హన్ రెడ్డి నీ ఆశీర్వదించండి అని ముఖ్యమంత్రి భామర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి కోరారు. సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని ,ప్రజా పాలన కోసం ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించి ఎంఎల్‌ఏ గా జగన్ మోహన్ రెడ్డి కి,ఎంపీ గా అవినాష్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తు కే ఓటు వేయాలని ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మండలం లోని వేముల లో వడ్డెర కాలనీ,యాదవ్ కాలనీ,ముస్లిం బజార్,వంక గడ్డ లలో ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం ను వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకట నారాయణ, వేముల మండల పరిశీలకులు జిల్లా గ్రంథా లయ ఛైర్మెన్ లింగాల రామలింగారెడ్డి,పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి, యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి, సర్పంచ్ సాకే రామం జనమ్మా,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,మండల మహిళా అధ్యక్షురాలు పేర్ల రమాదేవితో కలిసి చేపట్టారు. ముందుగా వేముల ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ,వారి కుమారులు చల్లా సుదర్శన్, శివరామ కృష్ణయ్య, సునీల్ కుమార్ అధ్వర్యంలో దుష్యలువ పుల మాల లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కేకే రెడ్డి, స్థానిక సర్పంచ్ నాగాప్ప,బస్ సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, వోక్స్ బోర్డ్ సభ్యులు గౌస్ పీర, నాగేష్, ఎంపీటీసీ ఓనిపేంట రామ చంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ నర సింహ రెడ్డి,ఎంపీటీసీ బాబ్జన్,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,చంద్ర శేకర్ రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి,యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ వర్ర రవీంద్రా రెడ్డి,ఇసి మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,చల్లా సునీల్ కుమార్,రాములయ్య, లక్ష్మన, శ్రీధర్, నారాయణ స్వామి, వెంకట రమి రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి, వంశి, ప్రేమ్ సాగర్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలోకి వలస



బద్వేలు మేజర్ న్యూస్: ఎన్నికల సమయం దగ్గర పడుతుండగా మారుతున్న సమీకరణల దృష్ట్యా వైసిపి పార్టీకి చెందిన పలువురు నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు ఈ మేరకు నియోజవర్గ టిడిపి ఇంచార్జ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ విస్తృతంగా పర్యటిస్తూ గ్రామ గ్రామాల్లో తన తండ్రి కాలము నుండి టిడిపిని అంటిపెట్టుకొని ఉన్న వర్గాల ప్రజలను ఎన్నికలకు సమాయత్తం చేయడంతో పాటు వ్యక్తిగత కారణాలవల్ల వైసీపీకి వలస వెళ్లిన పలు కుటుంబాలను తిరిగి టిడిపిలోకి ఆహ్వానిస్తూ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు ఈ క్రమంలో భాగంగా గోపవరం మండలం ఎస్ రామపురం పంచాయతీ కొత్త రేఖలకుంట కు చెందిన వైసిపి నాయకులు శంకర్ పి.సుధాకర్,కె. సుబ్బరాయుడు పి. బుజ్జయ్య పి.శివ తదితర నాయకులు 100 కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు స్థానిక టిడిపి నాయకుడు కాంట్రాక్టర్ ప్రసాద్ రెడ్డి గోపవరం మండలం టిడిపి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి కొండయ్య ఆధ్వర్యంలో విజయమ్మ సమక్షంలో వీరంతా తిరిగి సొంతగూటికి చేరారు. అనంతరం పోరుమామిళ్ల పట్టణానికి చెందిన బలిజ కోట వీధిలో వార్డు మెంబర్ చెన్ను నాగమణి తో సహా 30 కుటుంబాల టిడిపిలో చేరారు మండల పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్ సర్పంచ్ యనమల వెంకట సుధాకర్,టిడిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో వీరంతా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

# ఫ్యాన్ అధికారంలోకి వస్తే “ఆస్తి”పై హక్కులు వదులుకోవాల్సిందే..!

## టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి

బద్వేలు మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు పొరపాటున ఫ్యాన్ గుర్తుకు పట్టం కడితే తమ తమ వ్యక్తిగత ఆస్తులపై ఆశలు వదులుకోవాల్సి ఉంటుందని ఈ మేరకు వైసిపి పార్టీ వర్గాలు బహిరంగంగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ 2024 ను తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఆయన హెచ్చరించారు దౌర్జన్యాలు కబ్జాలతో తాము ఆక్రమించుకున్న ఆస్తులకు అధికారం ముద్ర వేసుకునే కుట్రలో భాగంగా ల్యాండ్ టైటిల్ అధికారి అనే కొత్త పోస్టును సృష్టించి తద్వారా అందిన కాడికి భూములు దోచు కొంనేదుకు దోచుకునే భూములను అధికారికంగా సొంతం చేసుకునేందుకు చీకటి జీవోలను సృష్టించేందుకు సైతం జగన్మోహన్ రెడ్డి పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు తరతరాలుగా సంక్రమిస్తున్న భూముల పాసుపుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటో ముద్రించుకోవడం చూసి ప్రజలు అంత ఆశ్చర్యపోయారని భవిష్యత్తులో కోల్పోయిన భూముల కోసం న్యాయపోరాటం చేసే హక్కు కూడా లేకుండా చేసుకుంటాడని ప్రజల భూములను తాను సొంతం చేసుకుంటాడని వింత అర్థం దాగి ఉందని ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు శుక్రవారం స్థానిక కుమ్మరి కొట్టాలు నారాయణ నగర్ ఆంజనేయస్వామి గుడి తదితర ప్రాంతాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధాలు కట్టుకథలు హత్య రాజకీయాలు సానుభూతి జిమ్మిక్కులు తదితర అంశాలను ఆ పార్టీ అజెండాగా భుజానికి ఎత్తుకున్నా జగన్మోహన్ రెడ్డి తాను ఆర్థిక నేరస్తుండని ప్రజలు గుర్తు తెచ్చుకోకుండా కంటి తుడుపు సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరూపించారు సంపూర్ణ మధ్య నిషేధం చేస్తానని లేకపోతే ప్రజలను ఓట్లే అడగనని అందమైన అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పి మడమ తిప్పి నిసిగ్గుగా ప్రజలను ఓట్లు అడుగుతున్నాడని ఎద్దేవా చేశారు రాష్ట్ర ప్రజలందరికీ జగన్మోహన్ రెడ్డి తయారుచేసి అమ్మిస్తున్న నాసిరకం మద్యం తద్వారా పెరిగిపోతున్న మరణాలు ప్రజలు గుర్తుంచు కోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కమలం వికసిస్తుందని మోడీ సంక్షేమ పథకాలు అయినా కిసాన్ సమ్మాన్ యోజన ఉచిత బియ్యము తదితర పథకాలు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో విజయవంతంగా అమలవుతున్న అంశాన్ని ప్రజలు తెలుసుకోవాలని సమకాలికంగా అభివృద్ధిని ఆకాంక్షించే చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని గెలిపించుకోగలిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా పనిచేసే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్టంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటు దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత పంగ చెన్నకృష్ణారెడ్డి టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి సింగసాని విజయకుమార్ (బుజ్జి) బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ టిడిపి తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# బి.ఏ.రాజుస్వామి పుట్టినరోజు వేడుకలు

కురబలకోట,మేజర్ న్యూస్ : కురబలకోట మండలం,తెట్టు పంచాయతీ, ద్వారకానగర్ కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు,శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బీఏ రాజుస్వామి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ట్రస్ట్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై రాజుస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా పూలమాల, దుశ్శాలువతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాజుస్వామి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కన్వీనర్ రెడ్డెప్ప,ఈశ్వర్,ఎం.మురళీమోహన్,గౌతమ్ స్వామి, జానకమ్మ, ప్రభాకర్, రేవతి, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# 60 కుటుంబాలు టిడిపిలో చేరిక

కలసపాడు :మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామంలో మాజీ మండల అధ్యక్షురాలు వావిళ్ళ మీనా కుమారి మరియు వావిళ్ళ రమణయ్య తో సహా 60 కుటుంబాలు గురువారం కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిక. బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధన కారిరంతు ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో 60 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో వారిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.